# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 71 | వరంగల్ | గురువారం, 27 నవంబర్ 2025 | పేజీలు : 03




జీపీ ఎన్నికల నిర్వహణకు

## పకడ్బందీ ఏర్పాట్లు

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

2 లో



టీడబ్ల్యూజేయూ తొలి

## కార్యవర్గం ఎన్నిక

- రాష్ట్ర అధ్యక్షుడిగా బాలాజీ నాయక్
- ప్రధాన కార్యదర్శి భీముడు నాయక్,
- కోశాధికారి హుస్సేన్ నాయక్

2 లో



డిసెంబర్ 8, 9న తెలంగాణ రైజింగ్

# గ్లోబల్ సమ్మిట్

ప్రధానమంత్రి కి ప్రత్యేక ఆహ్వానంకు సీఎం సిఫారసు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:**

డిసెంబర్ 8, 9 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులను ఆహ్వానించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ, ఏర్పాట్లపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు పలు శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సమ్మిట్‌కు దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఆహ్వానించేందుకు ముందుగానే జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు చెప్పారు. సదస్సులో పాల్గొనే ఆహ్వానితులకు ఎక్కడా లోటు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 2600 మంది ప్రతినిధులకు ఆహ్వానాలు అందించామని సమావేశంలో అధికారులు వివరించారు. పెట్టుబడులకు సంబంధించి సదస్సులో ఒప్పందాలు కుదుర్చుకునే విషయంలో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు.

## సీఎంతో ప్రొబెషనరీ ఐపీఎస్‌ల భేటీ

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలువురు ప్రొబెషనరీ ఐపీఎస్ అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రొబెషనరీ ఐపీఎస్‌లు ఆయేషా ఫాతిమా, మనీషా నెహ్రా, మంధరె సోహన్ సునీల్, రాహుల్ కాంత్ ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్ సైతం ఉన్నారు.



పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | గురువారం, 27 నవంబర్ 2025

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని**




**పాలకుర్తి వాణి, జనగామ:** రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కమీషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికలను డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, పోలింగ్దశ, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు టిపోల్ వెబ్ సైట్ లో నవీకరించాలని తెలిపారు. టిపోల్ వెబ్ సైట్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ క్రేంద్రాల జాబితా,డిజిటల్ వివరాలను టి పోల్ లో నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో లైట్, పవర్, ర్యాంప్, ఫర్నిచర్, భద్రతను చూసుకోవాలని, 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, డిస్ట్రిబ్యుషన్ కేంద్రాలు మండల కేంద్రాలో ఉండాలని, ఒట్ల లెక్కంపు కొరకు స్ట్రాంగ్ రూంలను 3 రోజుల ముందుగా సిద్ధం చేసుకోని ఏర్పాట్లను పర్యవేక్షించుకోవాలని సూచించారు.

**సజావుగా నిర్వహణకు చర్యలు**


వీసీ అనంతరం ఎన్నికల నిర్వహణ మీద సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణ సాఫీగా జరగలన్నారు. ప్రతీ ఒక్కరికి ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన ఉండాలన్నారు. వీసీ లో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, డి ఆర్డీ ఓ వసంత, ఎక్సైజ్ సూపరిండెంట్ అనిత, జడ్పీ సీఈఓ మాధురి షా నోడల్ ఆఫీసర్ లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

**పాలకుర్తి వాణి, జనగామ:** అదనపు కలెక్టర్(రెవెన్యూ) బెన్ షాలోమ్ జనగామ మండలం విశ్వనాథ్ పురం గ్రామంలోని పిపిసి సెంటర్ ను సందర్శించారు. కొనుగోలు వేగవంతం కావాలని సూచించారు. అనంతరం ఘన్పూర్ డివిజన్ ఆర్డిఓ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, పాడి ప్రోక్యుర్మెంట్ పైన రివ్యూ చేసి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కోశాధికారిగా గుగులోతు హుస్సేన్ నాయక్



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టిడబ్ల్యూజేయు) రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం హైదరాబాదులోని గిరిజన విద్యుత్ భవన్ లో కోర్ కమిటీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కోశాధికారిగా గుగులోతు హుస్సేన్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గుగులోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కోశాధికారి గా నన్ను నియమించినందుకు గాను రాష్ట్ర యూనియన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని, జర్నలిస్టుల సమస్యలను ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు.

## అవినీతికి పాల్పడ్డ పోలీసుల సస్పెండ్

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** మామూనూరు పోలీస్ స్టేషన్ నుండి కంట్రోల్ రూమ్ కు బదిలీ అయిన ఇన్స్పెక్టర్ ఓ.రమేష్ తో పాటు, మామూనూర్ కానిస్టేబుల్ జి. రఘును సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన ఇరువురు మామూనూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సమయంలో వీరిపై అవినీతి ఆరోపణలు రావడంతో అధికారుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఆరోపణలు నిర్ధారణ కావడం సీపీ వీరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.





## టీడబ్ల్యూజేయూ నూతన తొలి కార్యవర్గం ఎన్నిక

### రాష్ట్ర అధ్యక్షుడిగా బాలాజీ నాయక్

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** హైదరాబాద్ సెక్రటేరియట్ లోని గిరిజన విద్యుత్ భవన్ లో (టీడబ్ల్యూజేయు) ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనది. టిడబ్ల్యూజేయు రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షులుగా లావుడియా రాము నాయక్, రాష్ట్ర అధ్యక్షులుగా బాదావత్ బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి తేజావత్ భీముడు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తేజావత్ రవి నాయక్, రాష్ట్ర కోశాధికారి గుగులోతు హుస్సేన్ నాయక్, ఉప కోశాధికారి గా మంగీలాల్ నాయక్, రాష్ట్ర సెక్రటరీగా సువర్ణ పాక రమేష్, రాష్ట్ర మహిళా కన్వీనర్ గా కళ్యాణి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కిషన్ నాయక్, పాలకుర్తి పాపన్న, మోహన్ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాండు నాయక్, జాయింట్ సెక్రటరీలుగా ధిరావత్ శ్రీను నాయక్, ఇస్లావత్ నరేష్ నాయక్, రామన్న నాయక్, ధరావత్ సురేష్, లావుడియా రాజు నాయక్ , తేజావత్ ప్రమోద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా లావుడియా రమేష్, సునావత్ రవీందర్, బానోత్ రవి, కోటి నాయక్ మోతి, సైదులు, సుమన్ సాయి నాయక్ లు ఎన్నికయ్యారు.



## వివాహ వేడుకల్లో...

పాలకుర్తి వాణి, భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఊక శేఖర్ రావు ద్వితీయ కుమారుడు వినోద్ కుమార్ వివాహం వారి నివాసం టేకులపల్లి, లక్ష్మీపురం లో జరిగిన సందర్భంగా వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మాండ్లు, ఉపాధ్యక్షులు పోతరాజు రమేష్, విజయ్, ఖమ్మం జిల్లా ప్రతినిధి రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ పతినిధులు లాల్, బాలు, చందు, రామచంద్రం, మహిళా డీలర్ పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నివాళులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రాజ్యాంగం ఆమోదించబడిన సందర్భంగా రాజ్యాంగ రూపకర్త, భారత రత్న డా. బి. ఆర్. అంబేద్కర్ కు పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎరుకల ఈ ఐ వై హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూల మాలల వేసి ఘనంగా రాష్ట్ర అధ్యక్షులు దేవరాయ సాయిలు నివాళులర్పించా రు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి, మాదిగ రాష్ట్ర కార్యదర్శి జలగం నరేష్,మాదిగ పాలకుర్తి మండల అధ్యక్షులు దండు రామచంద్రు,మాదిగ జిల్లా కార్యదర్శి ధర్మేందర్ మాదిగ, గ్యార నాగార్జున పాల్గొన్నారు.



పాలకుర్తి వాణి

3

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | గురువారం, 27 నవంబర్ 2025





# రైతు, కార్మిక సంఘాల నిరసన

**పాలకుర్తి వాణి, వరంగల్ :** కేంద్ర ప్రభుత్వ వినాశనకర విధానాలతో రైతులు కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారుతున్నదని ఇలాంటి పద్ధతులను మానుకోకపోతే తీవ్రమైన ప్రతిఘటన తప్పదని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ హెచ్చరించారు. ఈరోజు సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం పిలుపులో భాగంగా రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ గేటు ముందు ధర్నా చేపట్టి పెద్ద ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్కేయం జిల్లా కన్వీనర్ కుసుంబా బాబురావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం రైతులను దివాలా తీయించే విధంగా విధానాల రూపకల్పన చేస్తూ విదేశీ పత్తి దిగుమతులపై 11శాతం సుంకాన్ని ఎత్తివేసిందని అన్నారు. పంటల మద్దతు ధర, రుణ విముక్తి చట్టాలు చేయడానికి సిద్ధంగా లేకపోవడం అన్యాయమన్నారు. కార్మిక సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు కాసు మాధవి, ముక్కెర రామస్వామి, ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాలు కాపాడే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచడం దారుణం అన్నారు. ఎస్ కె ఎం రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న జిల్లా కన్వీనర్లు ఈసంపెల్లి బాబు రాచర్ల బాలరాజు సోమిడి శ్రీనివాస్ చుక్క మొగిలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రావలసిన యాసంగి వరి ధాన్యం బోనస్ రైతు భరోసా డబ్బులను తక్షణమే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించి సరిత గతిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు గోనె కుమారస్వామి నర్రా ప్రతాప్ ఆరూరి కుమార్ ఎండి బషీర్ బోడేపల్లి సాయిలు రాజారాం మైదం పాణి ఓదెల రాజన్న ముకిడే పీరయ్య చిర్ర సూరి మోహన్ రావు మహమ్మద్ ఇస్మాయిల్ మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ మంద రవి రఘుసాల సుమన్ బండి కుమార్ గోనె రామచందర్ ఇనుముల శ్రీనివాస్ గున్నాల ప్రభాకర్ ప్రకాష్ ఐతం నాగేష్ వీరబోని శంకరయ్య కత్తి సుధాకర్ ఎగిరి మల్లికార్జున్ తదితరులతోపాటు అనేకమంది పాల్గొన్నారు.



# వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** జనగాం జిల్లా పాలకుర్తి లో ని శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో బుధవారం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రాతః కాలన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పంచామృత విశేష అభిషేక అలంకరణ మరియు వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కల్యాణోత్సవం అత్యంత వైభవోపేతముగా మేళ తాళాల మధ్య భజన సంకీర్తనల మధ్య వేదమంత్రోచ్చారణ మధ్య జరిగాయి. భక్తులు వివాహం కోసం, సంతానం కోసం స్వామివారిని అర్చించడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ భాగం లక్ష్మీ ప్రసన్న, సూపర్డెంట్ వెంకటయ్య, ఆలయ ప్రధానార్చకులు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్ మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# డీసీసీ అధ్యక్షుడు ఆయూబ్‌కు సన్మానం

**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన మహ్మద్ ఆయూబ్ ను బుధవారం శాలువా, బొకే తో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన డీసీసీ అధ్యక్షులు ఆయూబ్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాటి నుండి నేటి వరకు క్రమ శిక్షణ గల కార్యకర్తగా పనిచేసినందున ఈ పదవి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, పిఏసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, ఓబీసీ జిల్లా నాయకులు బండారి జనార్దన్ గౌడ్, కర్ర కుమార్, దామెరకొండ కర్ణాకర్, కలకోట రమేష్, కానుగంటి పద్మావతి,బక్కి కల్పన అంబటి రమాదేవి, వనం లావణ్య,ఉప్పు నూతుల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్‌లో రాజ్యాంగ దినోత్సవం

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అదనపు డీసీపీ రవి బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలవేశారు. అనంతరం అధికారులు, సిబ్బంది చేత ఆయన రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయుంచారు. అదనపు డీసీపీ మాట్లాడుతూ.. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన మన దేశ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు వుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి వుండాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించాలని సూచించారు. ఏ. ఆర్ అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, బాల స్వామి సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, జాన్ నర్సింహులు, డేవిడ్ రాజు, నాగయ్య, గిరికుమార్, సురేంద్ర,ఏ. ఓ సంపత్ కుమార్ పాల్గొన్నారు.





# అల్ఫాక్యూర్ లైఫ్ సైన్సెస్ కొత్త కార్యాలయం

## ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** కొండాపూర్ లోని ట్రెండ్ సెట్ జయభేరి కనెక్ట్ 11వ అంతస్తులో అల్ఫాక్యూర్ లైఫ్ సైన్సెస్ కొత్త కార్యాలయం ఏర్పాటు చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు కుమార్తె ఆహ్వానం మేరకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఫితా కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు, సంస్థ విస్తరణ, నూతన సేవల గురించి ఎమ్మెల్యే వివరించారు. యశస్విని రెడ్డి సంస్థ అభివృద్ధి పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, కొత్త కార్యాలయం మరింత అవకాశాలు, ఉపాధి అవకాశాలకు దోహదం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాఘవరావు కుటుంబ సభ్యులు, సంస్థ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన నరసింహారెడ్డి

**పాలకుర్తి వాణి, నర్మెట్ట :** జనగాం జిల్లా నర్మేట మండల కేంద్రానికి చెందిన కోలెపాక అంజయ్య, సునీత దంపతుల కూతురు అఖిల వివాహం కేఎస్ఆర్ పంక్షన్ హల్ లో జరిపారు. వివాహ వేడుకల్లో కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వారితో పాటు నర్మే ట గ్రామ అధ్యక్షులు ప్రజ్ఞాపురం శ్రీధర్ నర్మెట్ట యూత్ అధ్యక్షులు పల్లె ప్రభు దాస్ ,పవన్, రాజు,మహేష్ ,కనకయ్య, కరుణాకర్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341